విదేశీ విద్య అర్హత పరీక్షలకు ఉచిత శిక్షణ

ముషీరాబాద్, మే 31: తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ సహకారంతో విదేశీ విద్య అర్హత పరీక్షలకు జూన్ 10 నుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కెరీర్స్ అబ్రాడ్ డైరెక్టర్ పీ అరవింద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీఆర్ఈ, జీ-మాట్, ఐఈఎల్టీఎస్, టోఫెల్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రాష్ర్టానికి చెందిన డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్థులు శిక్షణకు అర్హులని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలోని మలక్‌పేట్ కార్యాలయంలో శిక్షణ ఉంటుందని, ఇతర వివరాలకు 81067 38252, 93470 38873 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

సిటీబ్యూరో, మే 31(నమస్తే తెలంగాణ): ఆర్థికంగా వెనకబడిన ముస్లింల భూములను కాజేసేందుకే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిందని మైనార్టీ జేఏసీ నేతలు విమర్శించారు. తెలంగాణలోని పలు ముస్లిం సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటైన మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జేఏసీ కన్వీనర్ ముస్తాక్ మాలిక్, ఎంబీటీ అధ్యక్షుడు మజీద్ ఉల్లా ఫర్హాత్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్లా సోహైల్, సీపీఐ మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా, వివిధ పార్టీల నాయకులు, మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

SRI SAI VIGNAN BHARATI
JR. & DEGREE COLLEGE FOR WOMEN
Padmarao Nagar - Secunderabad. Ph:040-42621395/42620754
B.Com. (Regular- 12,500/- Computers/Applications -15,500/-
B.Sc. (M.S.Cs.) 15,500/-
ADMISSIONS ARE OPEN
Inter MPC, BiPC, MEC, CEC
The End of Education is Character - Baba

SOUTH INDIAN Bank
ది సౌత్ ఇండియన్ బ్యాంక్, రీజినల్ ఆఫీస్, హైదరాబాద్.
నెం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500 009.
31-05-2025 న ఈ వార్తాపత్రికలో ప్రచురించబడిన టెండర్ కమ్ వేలం అమ్మకం ప్రకటనకు సవరణ
రుణగ్రహీత: మెసర్స్ సబూ వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు హామీదారులు: 1) శ్రీ ప్రశాంత్ సబూ 2) శ్రీ కె.వీరేందర్ రెడ్డికి సంబంధించి సదరు ప్రకటనలో తెలిపిన వేలం తేదీని 19-05-2025కి బదులుగా 20-06-2025గా చదువుకోగలరు. సరైన తేదీ: 20-06-2025. సదరు ప్రకటనలో మిగిలిన వాటిలో ఎట్టి మార్పు లేదు.
సం/- అధీకృత అధికారి

అన్ని అత్యవసర సేవలకు 112

- ఇక భవిష్యత్తులో డయల్ 100 నంబర్ ఉండదు
- ఐదు నెలల్లో 45 అత్యవసర కేసులు పరిష్కారం
- టీజీఐసీసీసీ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

సిటీబ్యూరో, మే 31 (నమస్తే తెలంగాణ): శాంతి భద్రతల సమస్య లేదా ఏదైన ఆపత్కాల పరిస్థితులు ఎదురైనప్పుడు డయల్ 100 నంబర్‌కు కాల్ చేయాలి.. అగ్ని ప్రమాదం జరిగితే 101కు కాల్ చేయాలి.. వైద్య సేవలు, అంబులెన్స్ కోసం 108కు, పిల్లల భద్రత కోసం 1098కు, ఏవైన ప్రకృతి విపత్కర లేదా ఇతర విపత్కర పరిస్థితులు ఎదురైతే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నంబర్ 1077కు ఫోన్ చేయాల్సి ఉంటుంది. ఇలా ఒకో రకమైన సమస్యకు ఒక్కో విభాగానికి ఫోన్ చేయాలంటే కొన్ని సార్లు సంబంధిత విభాగాల నంబర్లు తెలియకపోతే ఇబ్బందులు తప్పవు. అంతే కాకుండా సంబంధిత శాఖ కోసం వాకబు చేసి, సమాచారం ఇచ్చే వరకు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి నష్టం కలిగే అవకాశం లేకపోలేదు. ఇవన్నింటినీ నివారించి, సకాలంలో సత్వర పరిష్కారం చూపేందుకు భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డయల్ 112 నంబర్‌ను గత సంవత్సరం డిసెంబర్ 5న తెలంగాణ ప్రభుత్వం అడాప్ట్ చేసుకుంది. ఈ ఒక్క నంబర్‌కు కాల్ చేస్తే చాలు ఏ రకమైన సేవలనైనా పొందవచ్చని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెల్ డైరెక్టర్ బీవీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. 112 నంబర్‌కు కాల్ చేస్తే ఫైర్, పోలీస్, మెడికల్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, చైల్ సేఫ్టీ, ఉమెన్ సేఫ్టీ తదితర అన్ని రకాల అత్యవసర పరిస్థితులకు పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఈ క్రమంలోనే గడిచిన 5నెలల కాలంలో బాధితులు 112 నంబర్‌కు కాల్ చేయడం ద్వారా 31ఆత్మహత్యా యత్నాలను సకాలంలో స్పందించి ఆపగలిగామని, అదృశ్యమైన 5మంది పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని, మూడు బాల్య వివాహాలను అరికట్టినట్లు ఆయన వివరించారు. అంతే కాకుండా ఇద్దరు పిల్లల కిడ్నాప్ కేసులను సైతం ఛేదించడం జరిగిందని, ఒకటి అత్యాచార యత్నం, ఒకటి బలవంతపు వివాహం, హత్యాయత్నాన్ని భగ్నం చేసిట్లు జీటీఐసీసీసీ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి వెల్లడించారు.

అమెరికా తరహాలో 112 దేశవ్యాప్తంగా పనిచేస్తుంది..

డయల్ 112 నంబర్ అనేది దేశవ్యాప్తంగా పనిచేస్తుంది. అమెరికాలో డయల్ 911 నంబర్ తరహాలోనే మన దేశంలో కూడా ఈ 112ను అందుబాటులోకి తీసుకువచ్చారు. దేశంలో ఎక్కడ నుంచి అయినా, ఎలాంటి ఆపద వచ్చినా 112కు సమాచారం అందించవచ్చు. దీంతో సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తాయి. ఇక భవిష్యత్తులో డయల్ 100 నంబర్ ఉండదు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా 112కు డయల్ చేస్తే చాలు సంబంధిత అధికారులు, సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని అవసరమైన చర్యలు తీసుకుంటారు. ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు చాలా సార్లు ఎవరికి సమాచారం అందించాలో తెలియదు. అలాంటప్పుడు కేవలం 112కు ఫోన్ చేసి విషయం చెబితే చాలు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అవసరమైన సహాయ, సహకారాలు అందించడం జరుగుతుంది.

3 నుంచి సదరం క్యాంపులు

మేడ్చల్ కలెక్టరేట్, మే 31: మల్కాజిగిరి ప్రభుత్వ దవాఖానాలో జూన్ నెలలో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3, 5, 6, 10,12, 13, 17, 19, 24, 26, 27వ తేదీలలో సదరం క్యాంపులు ఉంటాయని అన్నారు. జిల్లాలోని దివ్యాంగులు సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంపునకు వచ్చేవారు మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని.. రశీదు, ఆధార్‌కార్డు జిరాక్స్, ఫొటో, లేటెస్ట్ మెడికల్ రిపోర్ట్‌లతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు.

పది సప్లిమెంటరీకి పకడ్బందీ ఏర్పాట్లు

సిటీ బ్యూరో, మే 31 (నమస్తే తెలంగాణ): పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ వెంకటాచారి అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో చేపట్టిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 3 నుంచి13 వరకు నిర్వహించనున్న సప్లిమెంటరీ పరీక్షలకు 32 సెంటర్లు ఏర్పాటు చేశామని, 10,572 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ అదనపు డిప్యూటీ కమిషనర్లు భాస్కర్, రాందాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన పోలీసులకు సత్కారం

హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందుతున్న 39 మంది పోలీసు అధికారులను శనివారం సీపీ సీవీ ఆనంద్ ఘనంగా సత్కరించారు. వీడ్కోలు సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. రిటైర్‌మెంట్ అనంతరం మిగిలిన శేష జీవితం కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ జాయింట్ కమిషనర్ పరిమళ హనా, నూతన్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీ చైతన్య కుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శంకర్ రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు. - సిటీ బ్యూరో, మే 31 (నమస్తే తెలంగాణ):

అడిషనల్ ఎస్పీ భాస్కర్ సేవలు అభినందనీయం

సిటీబ్యూరో, మే 31 (నమస్తే తెలంగాణ): పోలీస్‌శాఖలో మూడు దశాబ్దాలు సేవలందించడమే కాకుండా మూడేళ్లపాటు ఆబ్కారీ శాఖలో అదనపు ఎస్పీగా బైరు భాస్కర్ అందించిన సేవలు అభినందనీయమని ఆబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం అన్నారు. అదనపు ఎస్పీ భాస్కర్ శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆబ్కారీ భవన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆబ్కారీ ఉద్యోగులతో కలిసి అదనపు ఎస్పీ భాస్కర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆబ్కారీ అదనపు కమిషనర్, జాయింట్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, జాయింట్ కమిషనర్ ఏబీకే శాస్త్రీ, రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్, అసిస్టెంట్ కమిషనర్లు ప్రణవీ, అనిల్‌కుమార్ రెడ్డి, చంద్రయ్య, డీఎస్పీలు శ్రీనివాసరావు, తిరుపతి యాదవ్, ప్రదీప్‌రావు, పంచాక్షరి, కృష్ణప్రియ, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ అధికారులేరీ?

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ పరిధిలో మొత్తం 85 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వాటిల్లో కేవలం 45 మంది మెడికల్ అధికారులే ఉండటం గమనార్హం. ఎనిమిది నెలల కిందట జరిగిన బదిలీల్లో హైదరాబాద్ జిల్లాలోని 40 మంది మెడికల్ అధికారులను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఇక్కడి నుంచి బదిలీ చేసిన రాష్ట్ర సర్కార్ బదిలీ కారణంగా ఏర్పడ్డ ఖాళీలను నింపడంలో నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నది. ఈ కారణంగా ప్రస్తుతం ఒక్కో మెడికల్ అధికారి వారంలో మూడురోజులు విధులు నిర్వహిస్తున్న కేంద్రంలో, మరో మూడు రోజులు మెడికల్ అధికారి లేని సెంటర్‌కు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. దీని కారణంగా మెడికల్ అధికారులు అధిక పని ఒత్తిడికి గురవుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి యూపీహెచ్‌సీలో కనీసం ఒక మెడికల్ అధికారి, ఒక ఫార్మసిస్ట్, ఒక ల్యాబ్ టెక్నిషియన్, ఏఎన్ఎంలు విధులు నిర్వహించాల్సి ఉంది. కానీ జిల్లాలో కీలకమైన మెడికల్ అధికారి పోస్టులే ఖాళీగా ఉన్నాయి.

పర్యవేక్షణ కరువైంది..

రోగి ఆరోగ్య పర్యవేక్షణలో మెడికల్ అధికారి పాత్ర కీలకం. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం, సాధారణ జ్వరం నుంచి వ్యాధి నిర్ధారణ వరకు పలు సమస్యలకు మందులు సూచించడం, మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం వంటి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం, చిన్న చిన్న గాయాలకు చికిత్సలందించడం, పోషకాహారం, వ్యాధి నివారణపై సలహాలు అందించడంతో పాటు ఇతర సిబ్బందిని ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. సంబంధిత సెంటర్‌లో మెడికల్ అధికారి పోస్టు ఖాళీగా ఉండటం వల్ల ఆ సెంటర్‌లో సరైన పర్యవేక్షణ కూడా కరవైపోతున్నది. రోగాలబారిన పడి వైద్య పరీక్షల కోసమని యూపీహెచ్‌సీలకు వచ్చే రోగులు మెడికల్ అధికారి లేకపోవడంతో సరైన వైద్య పరీక్షలు చేయించుకోలేకపోతున్నారు. ఏఎన్ఎంలు ఇచ్చే మాత్రలు తీసుకొని నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఖాళీలను భర్తీ చేయాల్సిన రాష్ట్ర సర్కార్ నేటికి చర్యలు చేపట్టని కారణంగా పేదవాడు ప్రభుత్వ వైద్యమంటే వెనకడుగు వేస్తున్న వైనం నెలకొంది. తమ ప్రాంతంలో ఉన్న యూపీహెచ్‌సీలో ఖాళీలను భర్తీ చేయాలంటూ జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

అద్దె కోసం వచ్చి.. బంగారం అపహరణ

ఇద్దరు నిందితులు అరెస్ట్

కుత్బుల్లాపూర్, మే 31: ఇల్లు అద్దె కోసం వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఇంటి యజమానురాలిని మభ్యపెట్టి ఆమె ఒంటిపై ఉన్న బంగారంతో ఉడాయించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ జోన్ డీసీపీ కోటి రెడ్డి వివరాలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన నీరుడి సతీష్, మేడ్చల్ ప్రాంతానికి చెందిన గోల్కొండ ప్రమోద్ కుమార్‌లు మే 30న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో శామీర్‌పేట్ మండలం, దేవరయాంజల్‌లోని ఓ ఇంటికి వెళ్లారు. ఇల్లు అద్దెకు కావాలంటూ యజమానురాలితో మాట్లాడుతూ.. మంచినీళ్లు ఇవ్వరా అని అడిగారు. ఆమె మంచినీళ్ల కోసం లోనికి వెళ్లగా.. వారు కూడా ఆమె వెనకాలే వెళ్లి ఆమె ఒంటిపై ఉన్న 3.25 తులాల బంగారం గొలుసు లాక్కొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి.. ఇద్దరు నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

బడిబాటకు ప్రాధాన్యమివ్వాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో, మే 31 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం డీకే రోడ్‌లోని అమీర్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల పునఃప్రారంభం వరకు వాటి మరమ్మతు పనులను పూర్తిచేయాలన్నారు. బడిబాట కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ, ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పాఠశాలలోని భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలను పంపించలేకపోతున్నారని మదర్స్ కమిటీ చైర్మన్ రోజారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ ఆశీర్వాదం, తహసీల్దార్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ డాక్టర్ శాంతా రాథోడ్, హెచ్ఎంలు.. సుధారాణి, అనిలా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లి పుట్టిన రోజే తనయుడి హత్య..

స్నేహితులతో కలిసి మద్యం తాగుతుండగా దారుణం

జయంత్‌గౌడ్ (ఫైల్)

మాదాపూర్, మే 31: తల్లి పుట్టిన రోజును పురస్కరించుకుని ఓ యువకుడు స్నేహితులతో కలిసి మద్యం తాగుతున్నాడు.. అదే సమయంలో మరో వ్యక్తి స్నేహితులతో వచ్చి మందు, డబ్బులు కావాలని అడుగగా.. ఇవ్వనని చెప్పాడు. ఆవేశంతో వారు కత్తులతో ఆ యువకుడిని పొడవగా మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ కృష్ణ మోహన్ తెలిపిన కథనం ప్రకారం... మణికొండకు చెందిన జయంత్ గౌడ్ .. శుక్రవారం తన తల్లి లక్ష్మి పుట్టిన రోజు కావడంతో కేక్ కోసం రాత్రి 10 గంటల సమయంలో స్నేహితులతో కలిసి కొండాపూర్‌కు వచ్చి కేకును తీసుకొని వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఏడుగురు స్నేహితులతో కలిసి అతను హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ వెనకవైపు ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో మద్యం తాగుతున్నారు. రాత్రి 1:30 గంటల సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి కత్తులతో బెదిరించి మద్యం బాటిల్, డబ్బులు అడిగారు. దీనికి జయంత్ గౌడ్ నిరాకరించగా వారిమధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కోపానికి గురైన దుండగులు జయంత్ గౌడ్‌ను కత్తులతో పొడిచి పరారయ్యారు. రాత్రి 1:30 గంటకు డయల్ 100 నుంచి సమాచారం అందుకున్న పోలీసులు తీవ్ర గాయాలతో ఉన్న జయంత్ గౌడ్‌ను యశోద హాస్పిటల్ కి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. జయంత్‌గౌడ్‌పై ఇది వరకే బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో హత్య కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

వేర్వేరు చోట్ల ఆబ్కారీ దాడులు

రూ.4.36లక్షల విలువ చేసే డ్రగ్స్ పట్టివేత

సిటీబ్యూరో, మే 31 (నమస్తే తెలంగాణ): నగరంలోని పలుచోట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.4.36లక్షల విలువ చేసే 122 ఎల్ఎస్‌డీ బ్లాస్టులు, 16 గ్రాముల ఓజీ కుష్, 4.69గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకుని, నిందితులను అరెస్టు చేశారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి కథనం ప్రకారం..ఢిల్లీలోని ఐఐఐటీలో ఉన్నత చదువులు చదువుతున్న కనిష్క్ కెవిన్ అనే యువకుడు డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో మత్తులో కూరుకుపోయిన సదరు విద్యార్థి పరీక్షల్లో ఫెయిల్ కావడంతో హైదరాబాద్‌కు వచ్చి హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరాడు. అయితే ఢిల్లీలో ఉన్న పరిచయాలతో అక్కడి నుంచి ఎల్ఎస్‌డీ బ్లాస్టులు కొనుగోలు చేసి నగరంలో విక్రయించడంతోపాటు తాను తీసుకునేవాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు డీడీనగర్‌లో డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న కనిష్క్ కెవిన్‌ను అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి 113ఎల్ఎస్‌డీ బ్లాస్టులు, 16గ్రాముల ఓజీ కుష్‌ను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ఎం.దీపక్‌కుమార్, మహ్మమద్ సిరాజ్ , జెతిన్‌లపై కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

- కుత్బుల్లాపూర్ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయం సమీపంలో సాయి స్థానికంగా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ పోలీసులు దాడులు జరిపి అతడి వద్ద నుంచి 9 ఎల్ఎస్‌డీ బ్లాస్టలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కేసును కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.
- బెంగుళూరు ప్రాంతానికి చెందిన దేశిక్ ఉపాధి కోసం నగరానికి వలస వచ్చాడు. డ్రగ్స్‌కు అలవాటు పడిన దేశిక్ .. శనివారం బంజారాహిల్స్ రోడ్డు నంబర్-3లో డ్రగ్స్ విక్రయిస్తుండగా ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకుని, అతడి వద్ద నుంచి 4.69గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం కేసును అమీర్‌పేట ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.

పొగాకుకు దూరంగా ఉండాలి

జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి

సిటీబ్యూరో, మే 31, (నమస్తే తెలంగాణ): పొగాకు వాడకానికి దూరంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటి మాట్లాడుతూ.. అవగాహన, మానసిక బలంతో పొగాకు వినియోగాన్ని తగ్గించగలిగితే లక్షల మరణాలను కాపాడవచ్చన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అశ్రిత రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో వైద్యాధికారులు, సిబ్బంది

వ్యాధులు ప్రబలకుండా చర్యలు..

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సమాచారం సేకరిస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, ప్రభుత్వ ఆస్పత్రులలో డయాగ్నోస్టిక్ సేవలు అందుబాటులో ఉనాన్నాయన్నారు. ప్రతిరోజు ఇంటింటి వ్యాధుల సర్వే నిర్వహిస్తూ.. జూన్ నెలను యాంటీ మలేరియా నెలగా, జూలై నెలను యాంటీ డెంగ్యూ నెలగా నిర్వహిస్తామని తెలిపారు.

యువత దూరంగా ఉండాలి

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 31 (నమస్తే తెలంగాణ): పొగాకు వాడకాన్ని యువత దూరంగా ఉండాలని 4వ అదనపు జిల్లా జడ్జి సాయిభూపతి పిలుపునిచ్చారు. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్, హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ సంయుక్తంగా శనివారం కోర్టుహాల్‌లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా జడ్జి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. పొగాకు వాడకూడదని న్యాయవాదులు తమ కక్షిదారులకు నచ్చజెప్పినట్లయితే మార్పు జరుగుతుందన్నారు. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికిశోర్, కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి మహ్మద్ అబుద్దుల్ జావేద్ పాషా, ఉపాధ్యక్షులు రవీందర్, జి.చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శి గోపి, స్పోర్ట్స్ కార్యదర్శి ఎమ్.సాయిచంద్, మహిళా ప్రతినిధి పద్మావతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీలత, లోకేశ్, ప్రానీత్‌సింగ్ పవార్, మోహన్. భీమ్‌సింగ్, ఆశ, అక్షయ్‌సింగ్, వెంకటేశ్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

జ్యోతిష్యం
★మీ ఇంట్లో ఏవైనా సమస్యలా? వెంటనే మాతాజీని కలవండి... లేదా సంప్రదించండి... 100% మీ సమస్యలు పరిష్కరింపబడతాయి... నమ్మకంతో రండి. మా సర్వీసెస్: ప్రేమవివాదాలు, భార్యాభర్తల వివాదాలు, అత్తాకోడళ్ల గొడవలు, వ్యాపార సంబంధిత గొడవలు లేక నష్టాలు, భూవివాదాలు, కోర్టుకేసులు, శత్రువులచే నష్టపోవడం లేదా ప్రయోగం చేయబడటంవల్ల బాధపడుతున్నారా? చేతబడి ప్రభావంవల్ల మీకు నష్టం కలుగుతుందా? ఇలాంటి ఎన్నో సమస్యలకు మా వద్ద పరిష్కారం దొరుకుతుంది (శాశ్వత నిర్మూలన). 9493752059, 7396481861. NT-325342

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers House hold Shifting. Excellent, Prompt Service Local & Non-Local. Nacharam: 9866637474, KK Pally: 8179187570. NT-325331

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325345

LOANS
★ఇల్లుపై రుణాలు 80% ఆదాయ పత్రం లేకున్నా, ప్లాన్ లేకున్నా, కమర్షియల్, ఇండస్ట్రీ రుణాలు, Best Bank and best Rates, No Advance. 9100168293. NT-342975

FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468. NT-350515-All

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

INSURANCE
★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-330862

PLOT FOR SALE

★Pay 50% Registration, EMI 2,500/- Monthly DTCP Layout Shadnagar 5,500/- per Sq.yd. Yadagirigutta, Shankarpally, Sangareddy, Choutuppal, Near Gajwel 4,000/- per Sq.yd. 8978181683. NT-330891
★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456. NT-325330

HMDA PLOTS
★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ||డె|| స్పాట్ రిజి||. ఫోన్: 8464919899. NT-343034

LAND FOR SALE
★మన తెలంగాణ మరియు ఆంధ్ర రెండు తెలుగు రాష్ట్రాలలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో 1/2 (అర) ఎకరం కేవలం 12.50 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-343067
★4.5, 3.5, 1 మరియు 0.5 ఎకరాల వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు) షాబాద్ (మం), రంగారెడ్డి (డిస్ట్రిక్ట్) నందు అమ్మకానికి కలదు (క్లియర్ టైటిల్). Ph: 9014202792. NT-342964

వ్యవసాయ భూమి అమ్మకం
★సూర్యాపేట జిల్లా కేంద్రానికి 20 కి.మీ. సమీపంలో నా.సాగర్ ఆయకట్టు క్రింద 5 ఎ||ల మాగాణి భూమి అన్ని వసతులతో (స్వంత బాట, బావి, కరెంటు) అమ్మకమునకు కలదు. Ph: 9866012762. NT-343073

FLAT FOR SALE

★Jodimetal Narapally Ultra Affordable 2BHK Flat 846 Sft. for 28 Lakhs only. 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529. NT-2155
★Masabtank Santhinagar, 3BHK, I FLR, E/F, 2230 & W/F 2350 Sft. 100% Vasthu, Sft. @ 8,500/-, Ready to Occupy: 9059415299, 7569211327. NT-343068
★Uppal Bus Depot, SV Rana Pratap Residency, East and West Facing 3BHK Flats for Sale. All Amenities and 100% Vastu. Call: 7997629999, 9182059734. NT-7470
★3 Bedroom Flat 1620 Sq. Ft. Groud Floor, Ramky One Marvel, Gajularamaram immediate Sale. 1.25 Cr. Genuine Buyers only. Contact: 7569613395, Brokers Excuse. NT-8319

FLAT FOR SALE
★AS Rao Nagar New 3BHK, 1920 Sq.Ft. North Face, Stilt + 3 Floors, NIPUN Developers, Cell: 9849038879, 9652516398. NT-325279

HOUSE FOR SALE

★Villas for Sale: Tukkuguda Main Road, Ready to occupy. 4BHK, Home Theatre, 250 Sq.yds., 3718 Sft. Rs. 9,999/- per sft. (S.Pool, Club House, Car Charging Station, Badminton Court: 9182757179. NT-342956
★Semi Commercial House 200 S.yds., East, 10 + years, G+1, 3000 Sft. # Suncity, Bandlaguda Jagir, 10 Mnts-Gachibowli. Price: 3 Cr. # Bank Loan. 9951710980, 7702104140. NT-325277

RENT / LEASE
★200 Sq.yds. East Face Plot with 10x10 Shed, Bathroom and Compound Wall. Rent: 12,000/- per Month. Backside of Zudio Uppal, Shanthi Nagar, Uppal. Cont: 9912630666. NT-343072

WANTED

★ప్రముఖ కార్పొరేట్ కం||లో ఫిక్స్‌డ్ శాలరీపై వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ & రిసెప్షనిస్ట్ కా||. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ must. ఏజ్: 18-35 సం||లు. Qly: డిగ్రీ to PG Only. సంప్ర: 8179721155. NT-336375
★ఆయాలు కావలెను: జీతం: Rs. 20,560/- (Rs. 15,600/- చేతికి + Rs. 4,254/- PF + Rs. to 709/- ESI). St. Aloysius School, Chaitanyapuri, Ph: 9347624861. NT-350667
★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788. NT-325337-All

CHANGE OF NAME
★I, VENNAPU PAVANI (Old Name), Aged about 28 years, R/o. Plot No. 70, Prasannanjaneya Nilayam, Near Alluri Seetha Rama Raju Statue, JPN Nagar, Miyapur, Hyderabad, Telangana State-500 049, have Changed My Name as VENNAPU SRIPAVANI for all future purpose. NT-325280
★I, PAMIREDDY VENKATA SUBBA RAO REDDY, S/o. Satyanarayana Reddy, R/o. #202, Plot No. 41, 42, Block 5, Krishna Sai Orchid, Anand Naidu Nagar Line, Pragatinagar, Bachupally, TG, have Changed My Name to PAMIREDDY SUBBA REDDY for all purposes. NT-14345

CHANGE OF NAME
★I, YELKAPALLY NANDISH, S/o. Yelkapally Shiva Shanker, R/o. H.No. 1-89, Anajpur Abdullapurmet (M), R.R. Dist. Changed My Name as YELKAPALLY NAGA KARTHIKEYA. NT-350666
★I, S.VINAY KUMAR, S/o. S.Yadaiah, R/o. H.No. 10-2-129, A, Battery Lane, Laxmi Nagar, Near ITI, Vijaya Nagar Colony, Hyd., TG. My Daughter Name was Changed from S.HIMA SREE to S.Bhuvaneshwari hence forth My Daughter called as same as above for all puposes. NT-347152
★I, KOMMURI SUMKI ALIYAS SUBHA LAKSHMI (Old Name), W/o. Kommuri Syam Kumar, R/o. Sachivalayanagar, Vanastalipuram, Hyd. Changed My Name to SUMKI RAJ TALUKDAR (New Name) vide affidavit Number 39AA 622398 for all purpose in future. NT-1859
★I, K.SANJANA, D/o. Kolla Ravinder Yadav, R/o. 30-265/24/49/301, Dharani Enclave, Venkateshwara Nagar, Sec-bad-500 062, Telangana, have Changed My Name to KOLLA RISHIKA for all the purposes. NT-325281
★I, KUNCHALA BHARGAVI, D/o. Kunchala Amara Lingaiah, R/o. H.No. 8-3-483 & 486 to 502, Block-A, Flat No. 308, Suncity Apts., Yellareddyguda, Ameerpet, Hyderabad-500 073, T.G. I have Changed My Name from SETTIBHAKTINI BHARGAVI (Old Name) to KUNCHALA BHARGAVI (New Name) for all purpose. NT-342974

LOST
★ARATHI SR, D/o. Late SS Rajan, R/o. H.No. 3-12-117/5/B2, St-9, PS Community Hall, Ramanthapur, PS Colony, Hyderabad-13, Telangana, has Lost My Original Passport bearing No. N4135537, while traveling from Kachiguda to Ramanthapur on Two Wheeler. If found, 8792155712. NT-00727
★I, LONGYA PARIJATHAM, W/o. Late L.Swamy, R/o. H.No. 2-48, Bandlalemoor Village, Manchal Mandal, RR Dist., have Lost My Regd. Sale Deed bearing document No. 11321/2009, Dated 14-10-2000 of SRO Uppal, while shifting House at Vanasthalipuram, Hyd. If found anyone, pls. Call: 9533472115. NT-342976

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205